# నిజాంపేటలో పార్కులను కాపాడిన హైడ్రా

-2600 గజాల పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్ -రూ. 39 కోట్ల విలువైన భూమికి రక్షణ



హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త: నిజాంపేట మున్సిపాలిటీలో వేర్వేరు ప్రాంతాల్లో రెండు పార్కులను హైడ్రా బుధవారం కాపాడింది. బృందావన్ కాలనీలో 2300 గజాల పార్కును కాపాడగా.. కౌశల్యా కాలనీలోని 300ల గజాల పరిధిలోని బనియన్ ట్రీ పార్కును కబ్జాల నుంచి రక్షించింది. 2600ల గజాల స్థలం విలువ రూ. 39 కోట్లకు పైగా ఉంటుందని స్థానికులు అంచనా వేస్తున్నారు. హైడ్రా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల మేరకు క్షేత్ర స్థాయిలో విచారించిన అధికారులు పార్కు స్థలాలుగా గుర్తించి బుధవారం ఆక్రమణలను తొలగించింది. దీంతో బృందావన్ కాలనీ నివాసితులు పిల్లా పాపలతో పార్కుకు వచ్చి సంబరాలు చేసుకున్నారు. సర్వే నంబరు 93లో ఉన్న ఈ స్థలాన్ని పార్కు స్థలంగా గతంలోనే నిర్ధారించారు. అయితే సర్వే నంబరు 94 కి సంబంధించిన ల్యాండ్‌గా స్థానికంగా పేర్కొంటూ స్థానికంగా ఉన్నవారు కబ్జా చేశారు. ఇప్పటికే వినియోగంలో ఉన్న పార్కు స్థలంలోని పిల్లల ఆటవస్తువులు ధ్వంసం చేసి.. పార్కు బోర్డును తొలగించి.. ప్రహరీని కూడా కూల్చేసి కబ్జా చేశారు. బృందావన్ కాలనీ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేయగా... హైడ్రా సంబంధిత స్థానిక అధికారులతో పరిశీలించి పార్కు స్థలంగా నిర్ధారించింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు ఆక్రమణలను తొలగించి పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసింది. పార్కులను కాపాడనట్టు సూచిస్తూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది. దీంతో బృందావన్ కాలనీ నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు. హైడ్రాను తెచ్చిన ప్రభుత్వానికి, ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి పార్కులను కాపాడిన హైడ్రాకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.



హైదరాబాద్ వార్త



# మొంథా తుఫాన్ ఎఫెక్ట్....

-గ్రేటర్‌లో ఎడతెరిపి లేకుండా వర్షం -రోడ్లపై నీరు వాహనదారులకు తిప్పలు

-పలు ప్రాంతాల్లో హైడ్రా, జిహెచ్‌ఎంసి కమిషనర్ల పర్యటన





హైదరాబాద్, అక్టోబరు 29,ప్రభాతవార్త: మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో నగరంలో ఎడతెరిపి లేని వర్షం కురుస్తుంది. మంగళవారం రాత్రి నుంచే పలు ప్రాంతాల్లో వర్షం పడుతుంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తుండడంతో ఉద్యోగాలకు వెళ్లాల్సిన ఉద్యోగులు, పాఠశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల రహదారులపై వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం వరకు ముఖ్యంగా నగరంలోని ఓయూ క్యాంపస్, రాంనగర్, తార్నాక, అంబర్‌పేట్, సికింద్రాబాద్, ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, కోఠి, నారాయణగూడ, లక్డీకాపూల్, సచివాలయం, ఖైరతాబాద్, బంజారాహిల్స్, నానక్‌రామ్‌గూడ, ఖాజాగూడ, గచ్చిబౌలి, రాయదుర్గం, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, మెహిదీపట్నం, షేక్‌పేటతో పాటు తదితర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురవగా, ఎల్బీనగర్, హయత్‌నగర్, ఉప్పల్, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈనేపథ్యంలో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరంలోని పలుప్రాంతాల్లో హైడ్రా, జిహెచ్‌ఎంసి కమిషనర్లు ఆర్.వి.కర్ణన్, రంగనాథ్‌లు పర్యటించారు. మాసబ్ ట్యాంకు నుంచి లక్డికాపూల్ వైపు వస్తున్నప్పుడు మెహదీ ఫంక్షన్ హాల్ వద్ద వర్షపు నీరు రోడ్డు మీద నిలవడానికి కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వర్షపు నీరు నిలవడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని.. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఇరువురు కమిషనర్లు అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఇక్కడ ఇరువైపులా రోడ్డును తవ్వి రెండు ఫీట్ల విస్తీర్ణంతో ఉన్న పైపులైన్లను వేశామని.. వాటికి మహవీర్ ఆసుపత్రి పరిసరాలతో పాటు చింతలబస్తీ ప్రాంతాల నుంచి వచ్చిన మురుగు, వరద నీటిని అనుసంధానం చేయాల్సినవసరం ఉందన్నారు. త్వరిత గతిన ఈ పనులు కూడా పూర్తి చేయాలని సూచించారు. ఈ లోగా మహావీర్ ఆసుపత్రి ముందు నుంచి మెహిదీ ఫంక్షన్ హాల్ వరకు రోడ్డుకు పక్కగా ఉన్న పైపులైన్లలో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తే.. సమస్య చాలా వరకు పరిష్కారం అవుతుందని కమిషనర్లు సూచించారు. ఒకటి రెండు రోజుల్లో ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు కూడా సహకరించి పైపులైన్ల అనుసంధాన పనులు త్వరగా జరిగేలా సహకరించాలని సూచించారు.

# ఎన్నికల విధుల్లో పివో,ఏపివోలే కీలకం

-పూర్తి అవగాహనతో విధులకు వెళ్ళాలి

-జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 29,ప్రభాతవార్త: ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులు (పివో) సహాయ ప్రిసైడింగ్‌ల కీలకపాత్ర అని...తమ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన పెంచుకుని ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు. బుధవారం షేక్ పేట జి. నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలోజూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్ వి కర్ణన్ పీఓ, ఏపీఓ లకు ఎన్నికల పోలింగ్ రోజు వారి విధులు, బాధ్యతలపై జీహెచ్‌ఎంసీ ఎన్నికల విభాగంఅదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ట్రైనింగ్ కోసం ఉపయోగించే బ్యాలెట్ యూనిట్ లు, కంట్రోల్ యూనిట్ లు, వివి ప్యాట్‌లతో అనుసంధాన ప్రక్రియ, మాక్ పోలింగ్, ఓటింగ్ జరిపే విధానం పై మాస్టర్ ట్రైనర్ లు పీఓ, ఏపీఓ లకు ప్రత్యక్ష అవగాహన కల్పించారు. నోటా తో కలిసి 59 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున ఒక్కో పోలింగ్ కేంద్రానికీ 4 బ్యాలెట్ యూనిట్లను, ఒక కంట్రోల్ యూనిట్ , ఒక వివి ప్యాట్ కు అనుసంధానం జాగ్రత్తగా చేయాలన్నారు. ఈ సందర్భంగా పీఓ, ఏపీఓ లు సమావేశంలో వ్యక్తం చేసిన సందేహాలను ఆర్ వి కర్ణన్ , మాస్టర్ ట్రైనర్ లు నివృత్తి చేశారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రం లోపల , వెలుపల కార్యకలాపాల నిర్వహణ, ఎన్నికల అధికారులు చేయవలసినవి ,చేయకూడని అంశాలపై పీఓ, ఏపీఓ లకు జిల్లా ఎన్నికల అధికారి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రతి పోలింగ్ ఆఫీసర్ తీసుకోవాల్సిన మెటీరియల్,ఈవీఎంల నిర్వహణ, ఓటరు జాబితా మార్క్డ్ కాపీ,పిఓ,ఏపిఓ డైరీ,వారి విధులు,పోలింగ్ కేంద్రం బయట ప్రదర్శించాల్సిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు,మాక్ పోల్,ఈవీఎం,వివి ఫ్యాట్ లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదివి పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. పోలింగ్ రోజు ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లాలన్నారు.ఈశిక్షణ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమాల బాధ్యులు సునంద, మమత తదితరులు పాల్గొన్నారు.

## యూనిటీ మార్చ్‌లో యువత పెద్దఎత్తున పాల్గొనాలి

జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి, కుష్బూగుప్త, సుధాకర్, సైదా తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 29,ప్రభాతవార్త: ర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకలు నేపథ్యంలో ఐక్యత పాదయాత్ర (యూనిటీ మార్చ్)లో యువత పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో జిల్లాలోని ఐక్యత పాదయాత్ర నిర్వహణ సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సమన్వయ సహకారంతో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్ట నున్నట్లు తెలిపారు. యువత భాగస్వామ్యం అలాగే భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో ఐక్యత పాదయాత్రలు ( యూనిటీ మార్చ్ ) కార్యక్రమంలో జిల్లాలోని యువత ఎక్కువగా పాల్గొనేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్ఎస్ఎస్, ఎన్సిసి శాఖలు అలాగే స్వచ్ఛంద సంస్థలు విరివిగా పాల్గొ నాలని సూచించారు. జాతీయ సమైక్యతను ప్రోత్సహించడానికి కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ మంత్రిత్వ శాఖ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. జయంతి నేపథ్యంలో అక్టోబర్ 10 నుంచి నవంబర్ రెండు వరకు జాతీయస్థాయిలో వ్యాసరచన, లఘు చిత్రాల పోటీలు, క్విజ్ పోటీలు వెబ్సైట్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని తదుపరి డిసెంబర్ మొదటి వారం లేదా రెండవ వారం లలో బహుమతులు ప్రధానం ఉంటుందని అన్నారు. పోటీలలో పాల్గొనే అభ్యర్థులు 15 సంవత్స రాల నుండి 29 సంవత్సరాల లోపు వారు పాల్గొనాలన్నారు. అనంతరం ఐక్య పాదయాత్ర వాల్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈమీడియా సమావేశంలో డిస్ట్రిక్ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ కుష్బూ గుప్తా, జిల్లా యువజన క్రీడల అధికారి సుధాకర్, యూత్ ఆఫీసర్ సైదా, సిబ్బంది పాల్గొన్నారు.

## జూపార్కులో మొక్కలు నాటిన విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు



జూపార్కులో మొక్కలు నాటుతున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు

చార్మినార్,అక్టోబరు 29 ప్రభాతవార్త : విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ అవేర్‌నెస్ వారోత్సవాలలో భాగంగా బుధవారం హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. జూ పార్కులో నేరేడు,నిమ్మ, జామ తో పాటు పలు రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జూ పార్కు క్యూరేటర్ జె.వసంత, రీజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ డిఎస్‌పి ఎస్.శ్రీనివాస్ రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ రీజినల్ అసిస్టెంట్ జియాలిస్ట్ కె.ఎల్.ఎన్.రావు,రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ ఎస్‌టిఓ సురేష్,ఇన్‌స్పెక్టర్ కె.గణేష్,ఎస్ఐ రాము గౌడ్,జూపార్కు డిప్యూటీ క్యూరేటర్ ఎం.బర్నోబా,డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ డాక్టర్ ఎంఎ హకీమ్,జూపార్కుఅసిస్టెంట్ వన్ క్యూరేటర్ నాజియా తబాసుమ్,అసిస్టెంట్ మూడు క్యూరేటర్ బి.లక్ష్మణ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# నిండిన జంట జలాశయాలు

- గండిపేట 6,హిమాయత్ సాగర్ 4 గేట్లు ఎత్తిన అధికారులు
- వరదకు కొట్టుకుపోయిన ఔటర్ సర్వీసు రోడ్డు వంతెన
- నార్సింగి-మంచిరేవుల బ్రిడ్జి పైనుంచి వరద



గండిపేట జలాశయం నుంచి వరద నీటిని మూసీలోకి వదులుతున్న దృశ్యం



హిమాయత్ సాగర్ జలాశయం నుంచి వచ్చిన వరద ఉధృతితో తెగిపోయిన పోలీసు ఔటర్ సర్వీసు రోడ్డు వంతెన దృశ్యం.



నార్సింగి-మంచిరేవుల బ్రిడ్జి పైనుంచి పారుతున్న మూసీ వరద నీటి దృశ్యం

నార్సింగి, అక్టోబర్ 29 ప్రభాతవార్త : మొంథా తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా ఎడ తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జంట జలాశయాలైన గండిపేట, హిమాయత్ సాగర్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో జల మండలి అధికారులు ముందు జాగ్రత్తగా ఈ జలాశయాల వద్ద గేట్లు ఎత్తి వరద నీటిని మూసీ నదిలోకి వదిలి పెట్టారు. దీంతో మూసీ నది పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా పారుతుంది. హిమాయత్ సాగర్ జలాశయం నుంచి వచ్చిన వరద నీటి ఉధృతి కారణంగా పోలీసు అకాడమికి సమీపంలో ఉన్న ఔటర్ సర్వీసు రోడ్డు కొట్టుకుపోయి, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలన్నీ దర్గా ఖలిస్కాన్ నుంచి మళ్లించడంతో అక్కడ పెద్ద ఎత్తున ట్రాఫిక్ జాం ఏర్పడుతుంది. అలాగే మూసీ నది వరద కారణంగా మళ్లీ మంచిరేవుల-నార్సింగి బ్రిడ్జి పైనుంచి వరద నీరు పారింది. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు ఆగిపోయాయి. ఇక్కడ వాహనదారులు, పాదచారులు వెళ్లకుండా నార్సింగి పోలీసులు పికెట్‌ను ఏర్పాటు చేసి బందోబస్తును నిర్వహిస్తున్నారు. లంగర్‌హౌస్ బాపూఘాట్ బ్రిడ్జి పైనుంచి మూసీ నది పరవళ్లను వాహనదారులు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించడం, సెల్ఫీలు తీసుకోవడంతో అక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తింది. గత రెండు నెలల్లో 20.రోజుల పాటు వరద నీరు మూసీ నదిలో పారడంతో మూసీలోని మురికి నీరంతా వెళ్లిపోయిందని పరివాహక ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. గత నెలలో జరిగిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ సారి జల మండలి అధికారులు ముందు జాగ్రత్తగా జంట జలాశయాల గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు వదులడం వలన మూసీ పొంగి పొర్లలేదు. ఇళ్లలోకి, కొత్త బస్టాండ్‌లోకి వరద నీరు రాలేదు.

**జంట జలాశయాల నీటి మట్టం తెలిపే పట్టిక :**

| జలాశయం పేరు | పూర్తి మట్టం | నేటి మట్టం | ఎత్తిన గేట్లు ఫీట్లు | అవుట్‌ఫ్లో | ఇన్‌ఫ్లో |
|---|---|---|---|---|---|
| 1). గండిపేట్ | 1790.00అ | 1789.00 | 6.గేట్లు 3.ఫీట్లు | 2240 క్యూ.సె | 3400.క్యూ.సె. |
| 2). హిమాయత్ సాగర్ | 1763.50అ | 1762.25 | 4.గేట్లు 3.ఫీట్లు | 3963 క్యూ.సె. | 5600.క్యూ.సె. |

## అభ్యర్థులు ఈసిరూల్స్ పాటిస్తూ ప్రచారం చేయాలి

ఎన్నికల పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్,ఓం ప్రకాశ్ త్రిపాఠి

హైదరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త: జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో పోటీ చేసే అభ్యర్థులు కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను, నిబంధనలను తప్పక పాటిస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్, పోలీస్ పరిశీలకులు ఓం ప్రకాశ్ త్రిపాఠి స్పష్టం చేశారు. బుధవారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో ఎన్నికల సాధారణ పరిశీలకులు, పోలీస్ పరిశీలకులు సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను వివరించారు. ఎన్నికల్లో అభ్యర్థులు ప్రచారానికి చేసే ప్రతి పైసాను ఎన్నికల సంఘంకు తెలుపాలన్నారు. ఖర్చులకు సంబంధించి అభ్యర్థులు పక్కగా డాక్యుమెంటేషన్ చేసుకోవాలన్నారు. ఖర్చుల వివరాలు నిర్దిష్ట గడువులో ఎన్నికల సంఘానికి సమర్పించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను తప్పక పాటించాలనీ ఎన్నికల స్వేచ్ఛాయుత , ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగేలా రాజకీయ పార్టీలు, ప్రతినిధులు , పోటీ చేస్తున్న అభ్యర్థులు సహకారం అందించాలన్నారు.

## అత్యవసరమైనే ప్రజలు ఇళ్ళ నుంచి బయటకు రండి

- హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,అక్టోబరు29,ప్రభాతవార్త: "మొంథా" తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. అత్యవసరమైతేనే తప్ప ప్రజలు బయటకు రావద్దని ఎక్కడ ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఎ,వాటర్ వర్క్ ,పోలీస్ ,విద్యుత్ ,హైడ్రా అధికారులు సమన్వయం చేసుకోవాలని పిర్యాదు వస్తె వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో నీరు పేరుకుపోయే ప్రాంతాల వద్ద నీరు ఎప్పటికప్పుడు ప్రవహించేలా ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులను కోరారు. రోడ్లపై నీరు నిలుచొనే ప్రాంతాలలలో సిబ్బంది ఉండేలా జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్నప్పుడు విద్యుత్ స్థంబాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "మొంథా" తుఫాను ప్రభావం తగ్గే వరకు అధికారులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# బిఆర్ఎస్ బలోపేతానికి అహర్నిశలు కష్టపడండి : కెటిఆర్


మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న మణికొండ మాజీ వార్డు సభ్యులు సముద్రాల వాణీ దంపతుల దృశ్యం

**నార్సింగి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు అహర్నిషలు కష్టపడాలని మాజీ మంత్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బుధవారం మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో ముత్తారం గ్రామ మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్, మణికొండ మాజీ వార్డు సభ్యురాలు వాణీ దంపతులు మాజీ మంత్రి కేటీఆర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి కార్తీక్‌రెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్టీని పటిష్టం చేస్తేనే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మనవారుంటేనే మన సమస్యలు వేగంగా పరిష్కరించుకోవడం సాధ్యపడుతుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు నిరంతరం ప్రజల మధ్యనే ఉండాలని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం అధికారులపై ఒత్తిడిని తీసుకురావాలన్నారు. ప్రజల మధ్యన ఉండే నాయకులకే ప్రజలు ఎన్నికల సమయంలో ఓట్లు వేసి తమ ప్రతినిధిగా ఎన్నుకుంటారని తెలిపారు. కేవలం ఎన్నికల వేళ ప్రజల మధ్యకు వెళితే ఆదరణ ఉండదని తెలిపారు. అలాగే ఇంటి నిర్మాణంలో ఇటుకలు పేర్చినట్లే పార్టీ నిర్మాణంలో కొత్త కార్యకర్తలను చేర్చుకోవాలన్నారు. మణికొండలో బిఆర్ఎస్ నేతల పని తీరు పట్ల కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు.

## నవంబర్ 5న గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సమావేశం

**ముషీరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం నవంబర్ 5వ తేదీ, బుధవారం ఉదయం 10 గంటల నుంచి చిక్కడపల్లి లోని త్యాగరాయగానసభలో నిర్వహిస్తున్నామని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్‌లు తెలిపారు. మంగళవారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన కోసం 2008 లో ఏర్పడిన ఈ సొసైటీలో దాదాపు 1400 మంది జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. గత 17 సంవత్సరాలుగా ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం పోరాడుతూనే ఉన్నామని, సుప్రీం కోర్టు తీర్పును అడ్డుగా చూపి, ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు జరగబోయే సర్వసభ్య సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని, అత్యంత కీలకమైన ఈ సమావేశానికి సభ్యులందరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు.

## ప్రొ.వివేకవర్ధన్‌పై చర్యలు తీసుకోవాలని విసికి వినతి

**తార్నాక, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ డిపార్ట్మెంట్లో అక్రమంగా నియామితు లైన అసిస్టెంట్ ప్రొ. జె. వివేకవర్ధన్ పై, తనకి సహకరించిన రిటైర్డ్ ప్రొ. ఎస్.సుదర్శన్ రావు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైస్ చాన్స్ లర్ ప్రొ. కుమార్ మొలుగరంకు దళిత గిరిజన బహుజన విద్యార్థి సంఘాలు వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు వైచాన్స్‌లర్ స్పందించారని వెంటనే కమీటీ వేసి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ సైన్స్ విద్యార్థి మంతెన మధు, డా .జంపాల రాజేష్ ,వెంకట్ ,భూషణ్ ,బాలు ,శోభన్ ,సిద్దు పాల్గొన్నారు.

# నారాయణశాస్త్రికి సన్మానం


నారాయణశాస్త్రిని సత్కరిస్తున్న ఆలయం ఈ ఓ మాచర్ల దేవనాథం, ముఖ్య అర్చకులు బుగ్గ లక్ష్మీపతి శర్మ

**చిక్కడపల్లి అక్టోబర్ 29 (ప్రభాతవార్త):** కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా చిక్కడపల్లి వివేక్ నగర్ లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రిటైర్డ్ సీనియర్ మేనేజర్ భాగి నారాయణశాస్త్రి, కార్తీక మాసం విశిష్టత గురించి భక్తులకు సంగీతం రూపంలో వివరిస్తున్నారు. కార్తీక మాస విశేషం, కార్తీకమాసంలో ఎలా నిష్టగా ఉండాలి, శివున్ని ఎలా ఆరాధించాలి తదితర అంశాలను శ్లోకాలు, పద్యాలతో సహా తాత్పర్యాన్ని వివరిస్తూ భక్తులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భం గా ఆలయం ఈ ఓ మాచర్ల దేవనాథం, ముఖ్య అర్చకులు బుగ్గ లక్ష్మీపతి శర్మ నారాయణ నారాయణశాస్త్రి ని ఘనంగా సత్కరించారు.

## ఆక్వారీజియా ది స్కూల్ క్విజ్ విజేతగా ఆర్మీ పబ్లిక్ స్కూల్



విజేతలు ఆర్మీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు ట్రోఫీ, నగదు బహుమతి అందజేస్తున్న మానేక్ ఎన్ దారువాలా, క్విజ్ మాస్టర్‌లు

**నాంపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త :** టైమ్, సీఎల్ఏ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆక్వా రీజియా దిస్కూల్ క్విజ్2025 హైదరాబాద్ ప్రాంతీయ ఫైనల్స్‌లో బొల్లారం ఆర్మీ పబ్లిక్ స్కూల్ విజయం సాధించింది. ఈమేరకు ఈ క్విజ్ పోటీ బషీర్‌బాగ్ కింగ్ కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో బుధవారం జరిగాయి. జ్ఞాన్‌ప్రకాష్ లెంకా, భవ్యమన్‌శర్మలతో కూడిన ఆర్మీ పబ్లిక్ స్కూల్ జట్టు రీజినల్ ఫైనల్స్‌లో అద్భుత ప్రదర్శన కనబరచి విజేతలు నిలిచింది. వీరు నాగపూర్‌కు చెందిన అంబేద్కర్ కాలేజ్ విద్యార్థుల జట్టును ఫైనల్ రౌండ్‌లో ఓడించారు. హైదరాబాద్ ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌కు చెందిన సి.ప్రభాత్, ఎన్.రిధాంశుల జట్టు సెకండ్ రన్నరప్‌గా నిలిచింది. పాఠశాలస్థాయిలో లిఖితపూర్వ పరీక్షల్లో మెరుగైన ప్రదర్శనతో అర్హత సాధించిన 230జట్లు, 460మంది విద్యార్థులు ఫైనల్‌లో పాల్గొన్నారు. జంటనగరాల నుండి 40కిపై గా పాఠశాలల నుండి 9వేలమంది విద్యార్థులు ప్రాథమిక రౌండ్లలో పాల్గొని 460 మంది సిటీఫైనల్స్ అర్హత సాధించారు. చివరిగా పై దరాబాద్‌కు చెందిన ఆరుజట్లు స్టేజ్‌పై జరిగిన ఫైనల్‌రౌండ్‌కు అ ర్హత సాధించాయి. టైమ్స్ వ్యవస్థాపక డైరెక్టర్ మానేక్ ఎన్ దారు వాలా సిటీ, రీజినల్ ఫైనల్స్ విజేతలు, ఫస్ట్ రన్నరప్, సెకండ్ రన్నరప్ జట్లకు నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. హైదరాబాద్ రీజినల్ ఫైనల్స్‌లో విజయం సాధించిన ఈ జట్టు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, విదర్భ ప్రాంతాల తరపున వచ్చేనెల బెంగళూరులో జరగనున్న నేషనల్ ఫైనల్స్‌లో పాల్గొనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# బిసి విద్యార్థి జెఏసి దీక్ష పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి వాకటి శ్రీహరి


బీసీ రిలే నిరహార దీక్ష వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి వాకటి శ్రీహరి

**తార్నాక, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ సాధించడం కోసం నవంబర్ 4 నుంచి 8వతేదీ వరకు బీసి విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఓ.యూలో విద్యార్థి రిలే నిరాహార దీక్షలు నిర్వహించనుంది. రిజర్వేషన్ సాధనలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ బీసీ విద్యార్థి జేఏసీ డా. జంపాల రాజేష్, బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు కోమ్మనబోయిన సైదులు యాదవ్ నాయకత్వంలో బీసీ విద్యార్థి రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నారు.అందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంత్రి వాకటి శ్రీహరి బుధవారం ఆవిష్కరించారు. నవంబర్ 4 న దీక్షను ప్రారంభించడానికి ఎమ్మెల్యేలను,ఎంపీలను ఆహ్వానిస్తున్నామని వారు తెలిపారు. నవంబర్ 8 రోజు రాష్ట్రంలోని బీసీ ఉద్యమకారులందరిని ఆర్ట్స్ కాలేజ్ వేదికకు ఆహ్వానించబోతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ అన్ని విద్యార్థి సంఘాలు మద్దతు తెలియజేయాలని. మరియు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే విషయంలో అన్ని సంఘాల మద్దతు అవసరం కావున అన్ని సంఘాల మద్దతులు కోరుతున్నాం. ఉద్యమకారులను, విద్యార్థి సంఘ నాయకులను అందరిని ఆహ్వానిస్తున్నాం.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ అధ్యక్షులు చేరాల వంశీ, బీసీ విద్యార్థి జేఏసీ అధికార ప్రతినిధి నూకల మధుయాదవ్,బీసీ విద్యార్థి వైస్ చైర్మన్ వెంకట్,సెక్రటరీ శ్రీధర్,సంతోష్,భూషణ్,విక్రమ్, వెంకట్,సిద్దు మున్నా, కార్తీక్ మరియు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం చట్టం చేయాలి

### ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి



ప్రసంగిస్తున్న ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి

**చిక్కడపల్లి అక్టోబర్ 29 (ప్రభాతవార్త):** దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని, మహిళా హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం చట్టం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం బాగ్ లింగంపల్లి ఐద్వా కేంద్ర కార్యాలయంలో ఐద్వా 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 28 తేదీలలో హైదరాబాదులో జరుగుతున్న సందర్భంగా మీడియా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీకే శ్రీమతి మాట్లాడుతూ మహిళల పై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో ఈ దాడుల సంఖ్య ఎక్కువ ఉంటుంది ఇటీవల ఆసిఫాబాద్ జిల్లాలో నిండు గర్భిణిని కులాంతర వివాహం చేసుకున్నదని తక్కువ కులమని భర్తలేని సమయంలో మామ కత్తితో కడుపుపై గొంతుపై కోసి హత్య చేసిన ఘటన చాలా అమానవీయం అని ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే భిన్నత్వంలో ఏకత్వం కలిగి మతసామరషానికి బాటలు వేసిన తెలంగాణ రాష్ట్రంలో పరువు హత్యలు ఈ 10 సంవత్సరాల కాలంలో పెరుగుతున్నాయని, ఈ మధ్యకాలంలోనే మహబూబ్ నగర్ జిల్లా పిల్లలమర్రిలో జరిగిన ఘటన వికారాబాద్ జిల్లా కులాంతర వివాహం చేసుకున్న హైదరాబాదులో బ్రతుకుతున్న జంటను విడదీసి గర్భిణీ స్త్రీని హత్య చేసిన ఘటన సూర్యాపేట, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాలలో ఎటువంటి ఘటనలు నిత్యం జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు స్పందించి చట్టం చేయలేదని ప్రశ్నించారు. ఈ అంశాలతో పాటు మద్యం, భృణ హత్యలు, మైక్రోఫైనాన్స్ మొదలగు అనేక అంశాలు మహాసభలు చర్చించబోతున్నామని ఈ మహాసభలని హైదరాబాద్ ప్రజానీకం జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్. పుణ్యవతి గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణ జ్యోతి ,సహాయ కార్యదర్శి కె ఎన్ ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

## వలస కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

**పేట్ బషీరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త** కాంట్రాక్ట్, వలస కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సిఐటియు మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈ దేవదానం, జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్యలు డిమాండ్ చేశారు. ఈనెల 25, 26 తారీకులలో సిఐటియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాల్గవ మహాసభలు చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో జీడిమెట్ల ప్రాంతానికి చెందిన పారిశ్రామిక హమాలీ సంఘం నాయకులు ఈ దేవదానంను జిల్లా ఉపాధ్యక్షులుగా పసుల అంజయ్యను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కీలుకానీ లక్ష్మణ్ అధ్యక్షతన షాపూర్ నగర్ కార్యాలయంలో దేవదానం, పసుల అంజయ్యను సన్మానించారు. ఈ సందర్భంగా దేవదానం మాట్లాడుతూ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఏ కార్మికుడికి అన్యాయం జరిగిన సిఐటియు ఆధ్వర్యంలో న్యాయం జరిగే వరకూ పోరాడుతామని గతంలో కూడా చాలామంది యాజమాన్యాలు పనిచేయించుకొని వేతనాలు ఇవ్వకుండా కార్మికులను విధుల నుండి తొలగిస్తే సిఐటియు ఆధ్వర్యంలో ఆ కార్మికులకు వేతనాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో యాజమాన్యాలు వలస కార్మికులను పర్మినెంట్ కార్మికులుగా కాకుండా కాంట్రాక్టు కార్మికుల పేరుతోటి రోజుకు 12 నుండి 16 గంటల వరకు శ్రమ దోపిడీ చేస్తున్నారని కనీస వేతనాలు అమలు చేయకుండా కనీసం ఈఎస్ఐ, పిఎఫ్, సౌకర్యం కల్పించకుండా విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగినప్పుడు వైద్యం చేపించకుండా గాలికొదిలేస్తున్నారని అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేసే హమాలీ, భవన నిర్మాణ, రమణారంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కీలుకాని లక్ష్మణ్, కే శీను, డి కరుణాకర్ శ్రీశైలం, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షంతో రోడ్లన్నీ జలమయం.....

**బేగంపేట అక్టోబరు 29,ప్రభాతవార్త** మోథా తుఫాన్ ప్రభావంతో నగరంలో కురిసిన భారీ వర్షాలకు తోడు కూకట్ పల్లి నాలా లో నీటి ఉధృతి పెరగడంతో బేగంపేట డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో నీరు రోడ్లపై పారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.కూకట్‌పల్లి నాలాలో నీటి ఉధృతి పెరగడంతో నాలా పరివాహక బస్తీలైన బ్రాహ్మణవాడీ,వడ్డెర బస్తీ, అల్లంతోటబాయి,చికోటిగార్డెన్,ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్ తదితర బస్తీల్లో రోడ్లపై నీరు పారింది.బ్రాహ్మణవాడీ లైన్ నెంబర్ 1,3లో భారీ ఎత్తున వర్షం నీరు నిల్చిపోవడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.రైల్వేస్టేషన్ కు వెళ్లే రోడ్డు మొత్తం నీటిమయమైంది.దీంతో ప్రయాణీకులు సైతం ఇబ్బందులకు గురయ్యారు.రోడ్లపై నీరు పారుతుండటంతో పాదచారులు నీటిలోనే నడుచుకుంటూ వెళ్లారు. భారీగా రోడ్లపై నీరు పారుతుండటంతో ఈ ప్రాంతంలోని చిరు వ్యాపారులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు .కొందరైతే దుకాణాల ముందు నీరు పారుతుండటం, వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఆ నీరు దుకాణాలలోకి చిమ్మడంతో దుకాణాలు మూసివేసుకున్నారు. రోజు కూలీలకు ఉపాధిలేకపోవడంతో ఇళ్లకు తిరిగి వెళ్లారు.కూకట్‌పల్లి నాలాలో నీటి ఉధృతి పెరిగిన సమయంలో బేగంపేట డివిజన్ పరిధిలోని పై బస్తీల్లోకి భారీగా నీరు చేరుతుంది.దీంతో ప్రతి ఏటా వర్షాకాలంలో పై బస్తీల వాసులకు ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు.


,బ్రాహ్మణవాడీలో రోడ్డుపై పారుతున్న వర్షపు నీరు.

## నేటి నుంచి ప్రవచన సప్తాహం


ప్రవచన సప్తాహ బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్ని హిందూ ధర్మ ప్రచార పరిషద్ ప్రతినిధులు

**ముషీరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** నేటి నుంచి నవంబర్ 5 వరకు అంటే కార్తీక పౌర్ణమి వరకు తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషద్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కార్తీకమాసం ప్రవచనాల సప్తాహం నిర్వహించటం జరుగుతుందని పరిషద్ ప్రతినిధి హరినాథ్ తెలిపారు. బుధవారం సప్తాహంకు సంబంధించిన బ్యానర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంను పురస్కరించుకుని కార్తీకమాస విశిష్టత, కార్తీకపురాణంలోని అంశాలపై ప్రవచనాల సప్తాహం హైదరాబాద్ జిల్లాలోని చిక్కడపల్లి శ్రీఆంజనేయ స్వామి దేవాలయం, రంగారెడ్డి జిల్లా శ్రీశివమార్కండేయ దేవాలయం, వనస్థలిపురంలోని ఎన్‌జీఓ కాలనీ నందు, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా శ్రీవేణుగోపాల స్వామి దేవాలయం నందు, కుత్బుల్లాపూర్ నందు, వికారాబాద్ జిల్లా శ్రీమారుతి మందిరం నందు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ పవిత్రకార్యక్రమాలలో భక్తులు అందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

### గోపాలపురం పీఎస్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కంటోన్మెంట్,అక్టోబర్ 29 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ మధుకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మెట్రో ఫిల్లర్ నెం 1170 వద్ద 55 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి ఈ నెల 28న రాత్రి మృతి చెందాడు. మృతుడు హిందువై ఉండి బిక్షాటన చేసుకునే వ్యక్తి అని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపర్చినట్లు తెలిపారు. ఈ కేసును ఎస్ఐ సుబ్బారావు దర్యాప్తు చేస్తున్నారు.

## వి.సి.సజ్జనార్‌ను కలిసిన కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి



**మైలార్‌దేవ్‌పల్లి,అక్టోబరు 29 ప్రభాతవార్త :** హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వి.సి.సజ్జనర్‌ను బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి,మైలార్‌దేవ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు.కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనర్‌కు దీపావళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

### కంటోన్మెంట్ బోర్డుపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు : రవిందర్

**కంటోన్మెంట్,అక్టోబర్ 29 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుపై కేంద్రప్రభుత్వం సవతి ప్రేమ చూపుతుందని కంటోన్మెంట్ వికాస్ మంచ్ సంకి రవిందర్ బాబు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా ఉన్న 50 కంటోన్మెంట్‌లకు 304.62 కోట్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్ విడుదల చేయగా, అందులో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు రూ.2.82 కోట్లు కెటాయించడంతో ప్రజలకు నిరాశకు గురి చేసిందన్నారు. దేశంలో అతి పెద్ద కంటోన్మెంట్‌గా అవతరించిన సికింద్రాబాద్‌కు రూ. 2 కోట్లు 80 లక్షలు కెటాయించడం సరైంది కాదన్నారు. దేశంలో 50 వేల జనాభా ఉన్న కంటోన్మెంట్‌లకు 20 కోట్లు కెటాయిస్తే, 4 లక్షల జనాభా ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు రూ. 2.82 కోట్లు కెటాయించడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు గ్రాండ్ ఇన్ ఎయిడ్ నిధి కింద రూ.30 కోట్లు విడుదల చేయాలని కోరారు. అదే విధంగా సర్వీస్ ఛార్జీలు, పెండింగ్ బకాయిలు కేంద్రం నుంచి రావాల్సిన వెయ్యి కోట్లు విడుదల చేయాలన్నారు.

# 42 బిసి రిజర్వేషన్ బిల్లును రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

-రాజ్యాంగ సవరణ,పార్లమెంట్లో ప్రత్యేక బిల్లు కోసం ఎంతకైనా తెగిస్తాం

-నవంబర్ 2 హైదరాబాద్ లో బిసి జెఏసి విస్తృతస్థాయి సమావేశం



**హైదరాబాద్ అక్టోబరు29,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బంద్‌ను సంపూర్ణంగా విజయవంతం చేసిన వివిధ పార్టీలు, కుల సంఘాల ప్రతినిధులతో అంతర్గతంగా సమావేశమైన బీసీ జేఏసీ నాయకులు చీఫ్ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ నేతృత్వంలో కాచిగూడలోని అభినందన హోటల్ ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి బీసీ జేఏసీ కో చైర్మన్ దాసు సురేశ్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. నవంబర్ 2న బంజారా హిల్స్ నందు గల కళింగ భవన్లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నామని దాసు సురేశ్ తెలిపారు. ఈ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను బీసీ జేఏసీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. తదనంతరం దాసు సురేశ్ మీడియాతో మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రాజ్యాధికార వాటా కోసం ఈ నెల 18న నిర్వహించిన తెలంగాణ బీసీ బంద్ లో అన్ని పార్టీలను భాగస్వామ్యులను చేయడంలో తాము విజయం సాధించగలిగామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావటానికి న్యాయపరంగా, రాజ్యాంగపరంగా ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించటానికి స్పష్టమైన కార్యాచరణను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 2 న ప్రకటించనున్నామన్నారు . 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయటానికి అవసరమైన రాజ్యాంగ సవరణను పార్లమెంటులో చేపట్టడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ సవరణను ప్రతిపాదించేలా, ప్రత్యేకమైన బీసీ ప్రైవేట్ బిల్ ను ఇండీ కూటమి ప్రవేశపెట్టేలా తెలంగాణ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రానున్నామన్నారు. ఇందుకు అవసరమైన అఖిల పక్షాన్ని బీసీ జేఏసీ నాయకత్వంలో ఏర్పరచి ముఖ్యమంత్రి తో త్వరలోనే భేటీ ఏర్పాటు చేయనున్నామన్నారు..ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలను ఉద్యమంలో మమేకం అయ్యే విధంగా జాతీయ రహదారుల దిగ్బంధం, వంటావార్పు, మిలియన్ మార్చ్,సాగరహారం, పెన్ డౌన్ , కుల సంఘాల సహాయ నిరాకరణ తదితర అనేక కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు.నవంబర్2 న జరిగే బీసీ జేఏసీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బీసీలకు పిలుపున్సిచ్చారు . ఈ కార్యక్రమంలో బీసీ డెమోక్రటిక్ అలెయన్స్ చైర్మన్ కోల జనార్దన్ గౌడ్ ,బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తంగెళ్లమూడి నందగోపాల్ ,బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పోశాల సరస్వతి, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, సెక్రటరీలు పులిపలుపుల జ్యోతి ,మిర్యాల శ్రీలత బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్,బీసీ డెమోక్రటిక్ అలయన్స్ కన్వీనర్ నాగమోని చిన్న రాములు ,ప్రొఫెసర్ పురుషోత్తం ఆశిష్ ,నాగుల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# నవంబర్ 1న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ ర్యాలీ

-ఎంఆర్‌పిఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జల రాజశేఖర్ మాదిగ


ప్రసంగిస్తున్న ఎంఆర్ పి ఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జల రాజశేఖర్ మాదిగ

**చిక్కడపల్లి అక్టోబర్ 29 (ప్రభాతవార్త):** సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై దాడిని నిరసిస్తూ, న్యాయాన్ని కోరుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నవంబర్ 1న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించ బోతున్నట్లు ఎంఆర్‌పిఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జల రాజశేఖర్ మాదిగ వివరించారు. బుధవారం గజ్జల రాజశేఖర్ మాదిగ, ఆధ్వర్యంలో నియోజకవర్గం ముఖ్య నాయకుల "సమావేశం" బాగ్ లింగంపల్లి నేబర్ హుడ్ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా గజ్జల రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ భారతదేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బిఆర్. గవాయ్ పై దాడి జరగడమంటే భారత రాజ్యాంగంపై దాడి చేసినట్లేనని, ఎన్నో కేసులను సుమోటోగా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు, న్యాయవ్యవస్థకు ఈ దాడి కనిపించలేదా అని గజ్జల రాజశేఖర్ మాదిగ ప్రశ్నించారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ఎం ఎస్ పి హైదరా బాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ గవాయ్ పై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని వాపో యారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చీఫ్ జస్టిస్ పై దాడిని నిరసిస్తూ, న్యాయాన్ని కోరుతూ జరిగే దళితుల ఆత్మగౌరవ ర్యాలీలో దళిత ప్రజలు నియోజవర్గంలో ఉండబడే అన్ని డివిజన్లో నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావే శంలో సీనియర్ నాయకులూ కుమ్మరి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాంనగర్ డివిజన్ నాయకుడు తొట్ల గోపి మాదిగ, ఎమ్మెస్పీ నేత కలవల కుమారస్వామి మాదిగ, ఎమా ర్పీఎస్ అడిక్‌మెట్ డివిజన్ ఇంచార్జ్.మీసాల శంకర్ మాది గ, ఎమ్మెస్పీ ముషీరాబాద్, రాంనగర్ డివిజన్‌ల ఇంచార్జిలు రోషన్ వినయ్ రావు మాదిగ, ముచ్చనపల్లి రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ భోలక్ పూర్, గాంధీనగర్, కవాడిగూడ డివిజన్ ల ఇంచార్జిలు అమ్ముగూడెం దశరథ్ మాదిగ, ఇల్లం దులో ఎల్లయ్య మాదిగ, బోట్ల మధు మాదిగ, జేరిపోతుల చంద్ర వాసు మాదిగ, పి. మల్లేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి "గోల్ఫ్ అండ్ టర్ఫ్ సమ్మిట్ "

రెండురోజులు నిర్వాహణ..గోల్ఫ్ అభివృద్ధిపై చర్చ



కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎన్ఆర్ఎన్‌రెడ్డి, అనిరుధ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 29,ప్రభాతవార్త:** క్రీడారాజధాని హైదరాబాద్ గోల్ఫ్ హబ్ గా మారుతోంది. ప్రతిష్టాత్మక గోల్ఫ్ అండ్ టర్ఫ్ సమ్మిట్ 2025 తొలిసారి సౌత్ ఇండియా వేదికగా జరగబోతోంది. గోల్ఫ్ ఇండస్ట్రీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి బౌల్డర్ హిల్స్‌గోల్ఫ్ క్లబ్ లో నేటి నుంచి రెండు రోజుల పాటు జరగనుంది. టర్ఫ్ మేనేజ్ మెంట్, రియల్ ఎస్టేట్, గోల్ఫ్ ప్లేయర్స్ తో పాటు గోల్ఫ్ అసోసియేషన్ కు చెందిన ప్రతినిధులు, ఇతర ప్రముఖులు ఈ సమ్మిట్ ప్యానెల్ డిస్కషన్స్ లో పాల్గొంటారు. దేశవ్యాప్తంగా గోల్ఫ్ ను మరింత ప్రమోట్ చేయడం, గోల్ఫ్ కోర్సుల నిర్మాణంతో పాటు యువ గోల్ఫర్లకు అత్యుత్తమ ట్రైనింగ్, ఇతర అంశాలపై చర్చిస్తారు. అలాగే గోల్ఫ్ క్రీడతో టూరిజం అభివృద్ధికి కూడా పలు కీలక సూచనలు చేయనున్నారు. ఈ రెండు రోజుల సమ్మిట్ ద్వారా గోల్ఫ్ కు హైదరాబాద్ లో మరింత ప్రోత్సాహం లభిస్తుందని జీఐఎ ఛైర్ పర్సన్ అనిరుధ చెప్పారు. ఇలాంటి ప్రతిష్టాత్మక ఈవెంట్ కు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం సంతోషంగా ఉందని టీ గోల్ఫ్ ఫౌండర్ ఎన్ఆర్ఎన్ రెడ్డి చెప్పారు.

## చిన్నబజార్ ఆలయంలో భక్తులకు కార్తీక మాసం అంకుట్


భక్తులకు అన్నదానం చేస్తున్న మురళీమోహన్‌సింగ్ తదితరులు

**బేగంబజార్,అక్టోబర్ 29 ప్రభాతవార్త:** కార్తీకమాసాన్ని పురస్కరించుకుని బాలవీర్‌భక్త సమాజ్ ఆధ్వర్యంలో చిన్నబజార్‌లో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.ప్రతియేటా మాదిరిగానే ఈయేదు కూడా భాలవీర్‌భక్తసమాజ్ నిర్వాహకులు మురళీమోహన్ సింగ్‌లు ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఠాకూర్ రమన్‌రాజ్‌మేహ్రా, రాధిక,అనిల్, బాలకృష్ణ, నవీన్‌కుమార్,రమేష్,విజయశర్మ,సంజీవ్‌కుమార్,గీత పాల్గొన్నారు

## ప్రగతి సమాజ్ ఆధ్వర్యంలో దీపావళి మేళా


రాజస్థానీ ప్రగతి సమాజ్ ఆధ్వర్యంలో దీపావళి మేళా

**అఫ్జల్‌గంజ్,అక్టోబర్ 29 ప్రభాతవార్త:** రాజస్థానీ ప్రగతి సమాజ్ ఆధ్వర్యంలో దీపావళి మేళానునిర్వహించిన మేళాను అలిండియా మార్వాడి యువ మంచ్ అధ్యక్షులు ఎం.సురేష్ జైన్ జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రాజస్థానీ ప్రగతి సమాజ్ కార్యదర్శిగోవింద్ నారాయణ రాఠి, ప్రతినిధులు రామ్‌విలాస్‌సాంబు,కన్వీనర్ రమేష్‌బంగ్, శైలేష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. సమాజ్ చేపదుతున్న సామాజిక సేవలను వివరించారు.

## మొంథా ఎఫెక్ట్‌తో గోషామహల్‌లో అస్తవ్యస్తంగా మారిన రహదారులు

**గోషామహల్,అక్టోబర్ 29 ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల మూలంగా నగరంలోని ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.మంగళవారం రాత్రి నుంచి వర్షం ఎడ తెరపి లేకుండా పడుతుండటంతో గోషామహల్ నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అనేక అవస్థలకు గురయ్యారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కు,బిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారు.గోషామహల్ నియోజకవర్గంలోని దేవినగర్,ఉప్పలమ్మబస్తీ,చంద్రకిరణ్‌బస్తీ,భగవాన్‌బాడా, ఇందిరానగర్,దూల్‌పేట్,ఫీల్‌ఖానా తదితర ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. మూసినది అనుకున్న బస్తీ ప్రజలు భయం గుప్పిట్లో ఉంటున్నారు.వరద నీరు కూడా ప్రవహిస్తుంది.రోడ్లపై వరద నీరు చెరువులను తలపిస్తుంది.గౌలిగూడ సిబిఎస్,స్టేట్ సెంట్రల్ లైబ్రరీ,అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ రహదారి నుంచి భూలక్ష్మీ దేవాలయం వైపు వెళ్లే రహదారి,ఉస్మానియా ఆసుపత్రిగేట్ ముందు అనేక చోట్ల వర్షం నీర నిలుస్తుంది.వర్షం నీరు సాఫీగా వెళ్లకుండా అక్కడ నిలిచి పోతుంది.ప్రజలు కూడా అత్యవసర అయితే తప్ప బయటకు రావాద్దొని అధికారులు అంటున్నారు.దీనికి తోడుకోఠి ఇఎన్‌టి ఆసుపత్రి వెనుక వైపు కూడా అధ్వాన్నంగా మారడంతో పాటు వర్షం నీరు రహదారిపైనిలిచి పోవడంతో చిన్నపాటి కుంట మాదిరిగా కనిపిస్తుంది. రహదారులు పూర్తి అధ్వాన్నంగా మారడంతో గుంతలయంగా మారింది.ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థిత నెలకొంది. ప్రధాన వ్యాపార వాణిజ్య కేంద్రమైన ఉస్మాన్‌గంజ్, బేగంబజార్,అశోక్‌బజార్,కిషన్‌గంజ్,ముక్తార్‌గంజ్ భర్తన్‌బజార్, కొల్సా వాడి ప్రాంతాలు పూర్తిగా బురద మయంగా మారాయి.

## బాచుపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నిజాంపేట్, అక్టోబర్ 29, ప్రభాతవార్త** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లిలో ఆగం పాండు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డిలతో కలిసి బుధవారం నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.

## సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి


ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు

**సికింద్రాబాద్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, కాంగ్రెస్ పార్టీ తరఫున కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్, బీజేపీ పార్టీ తరఫున కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణిలను కలిసి బిల్డర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా ఫ్లాట్‌ల రిజిస్ట్రేషన్, కరెంట్ మీటర్‌లు, జీహెచ్‌ఎంసీ పర్మిషన్‌లు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సాధ్యమైనంత మేరకు సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీనది

## అప్రమత్తంగా అధికార యంత్రాంగం



చాదర్ ఘాట్ కాజ్ వే బ్రిడ్జి వద్ద మూసీ నది ప్రవాహ దృశ్యం

**మలక్ పేట ,అక్టోబర్ 29, ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు మూలంగా మలక్ పేట్ లోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమైయ్యాయి. వర్షాల మూలంగా చాదర్ ఘాట్ వద్ద మూసినది ఉధృతంగా ప్రవహిస్తుంది. వర్షాల మూలంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మలక్ పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎం.కె ఇంకేషాఫ్ అలీ ఎప్పటికప్పుడు అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించి అధికారులు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు.మలక్ పేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అశోక్ కుమార్, చాదర్ ఘాట్ , మలక్ పేట్ ఇన్ స్పెక్టర్లు బ్రహ్మ మురారి, పిడమర్తి నరేష్‌లు సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాలలో పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు.

# విద్యార్థులకు బెల్టు, పుస్తకాల పంపిణీ



బెల్టు, పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెల్ట్స్, ఐడెంటిటీ కార్డ్స్, నోట్ బుక్స్, స్టేషనరీ కిట్స్ లను పంపిణీ చేశారు. యూనివర్సల్ ఈ ఫ్రెండ్స్ వనిత క్లబ్స్ డిస్టిక్ గవర్నర్ ఆధ్వర్యంలో మోహన్ నగర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు బెల్ట్స్ ఐడెంటిటీ కార్డ్స్, నోట్ బుక్స్, స్టేషనరీ కిట్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు సహకారాలతో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డిస్టిక్ గవర్నర్ సరాబు అనంతం, దొడ్డి వినయ సంతోష, నీలా విజయ లక్ష్మి, బలుసా హరి ప్రసాద్, స్వప్న, బొంతల హనుమంత రావు, కలకొండ వాసంతి, కొణిజేటి సత్యనారాయణ,చిత్తలూరి శ్రీలత,అయిత వీరమణి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్డును కూల్చివేసిన అధికారులు



షెడ్డు కూల్చివేస్తున్న దృశ్యం

**ఎల్.బి.నగర్ అక్టోబర్ 29 ప్రభాతవార్త:** నాగోల్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నారాయణ పార్క్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన రేకుల షెడ్డును టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు.హయత్ నగర్ సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ విజయలక్ష్మి, టీపీఎస్ సోమశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తుతో బుధవారం నిర్మాణం కూల్చివేశారు. రెండు సంవత్సరాల క్రితం ఇలాగే కూల్చివేసారని మళ్లీ నిర్మాణం జరపడంతో అధికారులకు ఫిర్యాదు చేయడంతో కూల్చివేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు

# చైతన్యపురి పోలీస్ ఫ్లాగ్ డే ర్యాలీ



ప్రదర్శన నిర్వహిస్తున్న పోలీసులు

**ఎల్.బి.నగర్ అక్టోబర్ 29 ప్రభాతవార్త:** పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం పురస్కరించుకొని చైతన్యపురి పోలీస్ సిబ్బంది, ఓమ్ని హాస్పిటల్ సిబ్బంది స్థానికులతో కలిసి పోలీస్ ఫ్లాగ్ డే ర్యాలీ నిర్వహించారు. చైతన్య పోలీస్ స్టేషన్ నుండి ఓమ్ని చౌరస్తా, కొత్తపేట మోడల్ డైరీ నుండి తిరిగి కొత్తపేట చౌరస్తా వరకు నిర్వహించార ఫ్లాగ్ డే ర్యాలీలో పోలీస్ సిబ్బంది ఇతరులు కలిసి దాదాపు 70 మంది వరకు పాల్గొని అమరులైన పోలీసులకు జోహార్లు అర్పించినారు. ఈ కార్యక్రమంలో సిఐ సైదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు డయల్ యువర్ డిఎం

## - దిల్‌షుక్ నగర్ డిపో మేనేజర్ సమత

**మలక్ పేట ,అక్టోబర్ 29, ప్రభాతవార్త:** డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ఈ నెల 31వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ టి.సమత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సలహాలు, సూచనలు, ఫిర్యాదులను డిపో మేనేజర్‌కు సెల్ నెంబర్ 9959226137లో తెలియజేయాలని కోరారు.

# రహమత్‌నగర్ డివిజన్ బూత్‌ల కాంగ్రెస్ ఇంఛార్జిగా పారిజాత

**సరూర్‌నగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** ఉప ఎన్నిక జరుగుతున్న జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని రహమత్‌నగర్ డివిజన్‌లో బూత్‌ల కాంగ్రెస్ పార్టీ ఇంఛారిగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిని నియమించారు. ఈ మేరకు పార్టీ అధిష్టానవర్గం బాధ్యతలు అప్పగించింది. ఈ నేపథ్యంలో ఆమె రహమత్‌నగర్ డివిజన్‌లోని 103లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి : ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు



వాహనాలను తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు, ఇన్ స్పెక్టర్ అశోక్ కుమార్, చిత్రంలో ఎస్ఐ వినోద్ తదితరులు

**మలక్ పేట ,అక్టోబర్ 29, ప్రభాతవార్త:** వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మలక్ పేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మలక్ పేట్ లో నిర్వహించిన వాహనాల తనిఖీ కార్యక్రమంలో ఆయన పాల్గొని విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీలలో నో ఎంట్రీ వాహనాలను గమనించి జరిమానాలు వీధించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారి గురించి కూడా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే వారిని, ఇయర్ ఫోన్లు పెట్టుకుని వాహనాలు నడిపే వారిని, సెల్ ఫోన్లో రిల్స్ చుసుకుంటూ వాహనాలు నడిపే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఏ సమయంలో అయినా ఎక్కడైనా నిర్వహిస్తామని తెలిపారు. మలక్ పేట పరిధిలో ఈ సంవత్సరం 1950 మందిని డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో పట్టుకుని కోర్టు ముందుకు హాజరు పరచడం జరిగిందని, అదేవిధంగా అక్టోబర్ నెలలో ఇప్పటివరకు 345 మందిని డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో అదుపులోకి తీసుకుని కోర్టు ముందుకు హాజరు పరచడం జరిగిందని వివరించారు. ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ వాహదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా వాహనాలు నడుపుతూ తమ గమ్య స్థానా లకు చేరుకోవాలని సూచించారు. మలక్ పేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో పాటు పగటి సమయంలో కూడా విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ నియమా నిబంధనల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నామని వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వినోద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చాట్‌పూజ ఉత్సవాలు



కార్యక్రమంలో పాల్గొన్న అరుణ సురేందర్ యాదవ్

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** నాగోల్ డివిజన్ పరిధిలోని నాగోల్ చెరువు ఆవరణలో బీహార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ఛట్ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, నాగోల్ డివిజన్ స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తర భారతీయ సోదర సోదరీ మణులు ఆచరిస్తున్న ఛట్ పూజ దేశం యొక్క సమగ్ర సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక అని అన్నారు. సూర్యుని ఆరాధించే పూజలో భక్తులు నది తీరాల వద్ద ఉపవాస దీక్షలు, పండ్ల నైవేద్యాలు సమర్పించడం ద్వారా కృతజ్ఞతలు తెలిపే పవిత్ర సంస్కారం ఉందన్నారు.సూర్య దేవుడు, ఉషోదయ పూజ, అష్టమి పర్వదినాల విశిష్టతను గుర్తుచేస్తూ భక్తుల ఆరోగ్యం, సుఖశాంతి, కుటుంబ సుభిక్షత, రాష్ట్ర అభ్యున్నతి కోసం ప్రార్థించారు. నాగోల్ డివిజన్ పరిధిలో నివసిస్తున్న ఉత్తర భారతి ప్రజలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు కావాల్సిన సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హయాత్ నగర్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ, ఈడి నీలిమ, జవాన్ దర్శన్, బీహార్ అసోసియేషన్ అధ్యక్షులు అమ్రేష్ కుమార్ మౌర్య, రాము, అమర్ నాథ్, మౌర్య, దినేష్, బబ్లూ గుప్త, మోహిత్, మంటూ కేసరి, అభిషేక్ మౌర్య,సంఘ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎస్‌టిపి ప్లాంటు మార్చాలని ఎంపి ఈటలకు లక్ష్మారెడ్డి వినతి



ఉప్పల్‌లో ఎస్‌టిపి ప్లాంటు మార్చాలని ఎంపి ఈటల రాజేందర్‌కు విన్నవిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 29 ప్రభాతవార్త :** ఉప్పల్ కురుమనగర్‌లో నిర్మించతలపెట్టిన ఎస్‌టిపి ప్లాంటును మరో చోటికి మార్చాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పలువురు స్థానికులు బుధవారం మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ కురుమ నగర్, ఉప్పల్ హిల్స్, లక్ష్మి నరసింహాకాలనీ, సమదాన్ సొసైటి సమీపంలో కొత్తగా ఎస్‌టిపి నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారని, దీని వల్ల స్థానికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. సుమారు 2వేల కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నారని, ప్లాంటు ఏర్పాటు వల్ల తాము దుర్వాసనలతో ఇబ్బందులు పడుతామని తెలిపారు. జనావాసాల మధ్య ప్లాంటు ఏర్పాటు చేయడం సబబు కాదని విన్నవించారు. ప్లాంటు ఏర్పాటు చేస్తే పరిసరాలు కలుషితం అవుతాయని, మరో చోటికి ప్లాంటు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ జలమండలి ఎండి అశోక్‌రెడ్డితో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.దీనిపై త్వరగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

# మార్కెట్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

## : ఇంచార్జ్ చిలక నరసింహారెడ్డి

**మలక్ పేట,అక్టోబర్ 29, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆధునికరించనున్నట్లు హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఫుల్ అడిషనల్ చార్జ్ ఉన్నతశ్రేణి కార్యదర్శి చిలక నరసింహారెడ్డి పేర్కొన్నారు. మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్ యార్డుల మరమ్మత్తు పనుల కోసం రూ.45 లక్షల నిధులు విడుదలయ్యాయని వివరించారు. గత కొంతకాలంగా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో గుంతల మాయమైన మార్కెట్ షెడ్లలో రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి మార్కెట్ కమిటీ సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకు వెళ్లడంతో మంత్రి స్పందించి ఈ నిధులను విడుదల చేయడం జరిగిందని వివరించారు. మార్కెట్లను పూర్తిస్థాయిలో ఆధునికరించడంతోపాటు మార్కెట్ ఆదాయాన్ని పెంచడానికి కృషి చేస్తున్నామని వివరించారు. రైతులు తాము పండించిన సరుకులను మార్కెట్లో విక్రయించడానికి తీసుకు వచ్చినప్పుడు రైతులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా మార్కెట్లో అన్ని విధాలుగా ఏర్పాట్లు చేయడంతో పాటు రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరను అందించడంతోపాటు వారి అభ్యున్నతి కోసం మార్కెట్ కమిటీ ఎంతో కృషి చేస్తూ ఉందని తెలిపారు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పేర్కొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు



**అత్తాపూర్ అక్టోబరు29, ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు పలు పోటీలలో రాణించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని డిఈఓ సుశీంద్ర రావు పేర్కొన్నారు.బుధవారం రంగారెడ్డి జిల్లా స్థాయిలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు శివరాంపల్లి హైస్కూల్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు సమాజంలో అవినీతిని ఎలా నిర్మూలించాలి,అవినీతి రహిత దేశాన్ని ఎలా తయారు చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం పోటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అతిథిగా హాజరైన డిఈఓ సుశీంద్ర రావు ఎంఈవో శంకర్ రాథోడ్‌తో కలిసి బహుమతులు అందజేశారు.పోటీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్,విజిలెన్స్ అధికారులు శిఖ గోయల్ ,డిజి శ్రీనివాస్ రెడ్డి,ఆర్‌వి,ఈఓ వెంకన్న,ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట్ రెడ్డి, రామకృష్ణ,ఎఆర్ఓ అరుణ,ఎంపిడివో దేవి,ఎంపిడివోలు ,పిడి గాంగ్య నాయక్ ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు రూపాదేవి,మొగులయ్య,సుధాకర్,వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సుదర్శన్,వెంకటయ్య,నర్సింహ చారి,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





మూసి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్న పోలీసులు

**మలక్ పేట ,అక్టోబర్ 29, ప్రభాతవార్త:** అధికంగా కురుస్తున్న వర్షాల మూలంగా మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మూసి పరివాహక ప్రాంతం వెంబడి ఉన్న చాదర్ ఘాట్ మూసా నగర్, శంకర్ నగర్ తదితర ప్రాంతాలలో పోలీసులు, అధికారులు పర్యటించి స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షాలతో పాటు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ లలోని కొన్ని గేట్లను ఎత్తివేయడంతో వరద నీరు ఉధృతంగా మూసి నదిలో ప్రవహిస్తుండడంతో అధికారులు, పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా మూసి పరివాహక ప్రాంతం వెంబడి చాదర్ ఘాట్ మూసా నగర్, శంకర్ నగర్ ప్రాంతాలలో పర్యటించి స్థానిక ప్రజలు తమకు కావాల్సిన వస్తువులను భద్రపరుచుకుని ప్యాక్ చేసుకోవాలని ఏ సమయంలోనైనా తమ నివాసాలను ఖాళీ చేయాల్సి ఉంటుందని సూచించారు. వరద నీటి ప్రవాహం తీవ్రంగా ఉంటే ఆయా ప్రాంత ప్రజలను సమీపంలోని సహాయక శిబిరాలకు తరలించనున్నట్లు తెలిసింది

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనలు

**అత్తాపూర్ అక్టోబరు29, ప్రభాతవార్త :** విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు క్రీడా పోటీలు ఎంతోగానో ఉపయోగపడుతాయని డిఈవో సుశీల రావు ,ఎంఈఓ శంకర్ రాథోడ్‌లు పేర్కొన్నారు.బుధవారం శివరాంపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి క్రీడలో ఐదు బహుమతులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను డిఈవో సుశీలరావు ,ఎంఈఓ శంకర్ నాయక్‌లు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి,జోనల్ స్థాయిలో ఏడుగురు విద్యార్థులు బహుమతులు సాధించారని తెలిపారు.రాబోయే రోజుల్లో విద్యార్థులు క్రీడారంగంలో మరింత రాణించి పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం శ్రీనివాస్ నాయక్, సుదర్శన్,జనార్దన్ చారి,వెంకటయ్య,జోనల్ ఇన్‌చార్జ్ గంగ్యా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టిపి ప్లాంటు వద్ద పనులు అడ్డుకున్న స్థానికులు

## -అరెస్ట్ చేసిన పోలీసులు .. ప్లాంటు వద్ద ఉద్రిక్తత



ఉప్పల్ కురుమనగర్ వద్ద ఎస్‌టిపి ప్లాంటు పనులు అడ్డుకుంటున్న స్థానికులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

**ఉప్పల్, అక్టోబరు 29 ప్రభాతవార్త :** ఉప్పల్ కురుమనగర్ వద్ద నిర్మించ తలపెట్టిన ఎస్‌టిపి ప్లాంటు నిర్మాణంపై స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఉదయం ప్లాంటు వద్ద అధికారులు పనులు చేసేందుకు రాగా పలువురు స్థానికులు అడ్డుకున్నారు. ప్లాంటు నిర్మాణం చేస్తే తమకు ఇబ్బందులు వస్తాయని, దుర్వాసనలతో ఇబ్బందులు పడుతామని పలువురు అడ్డుకున్నారు. వర్షంలోనే పలువురు స్థానికులు ఆందోళనకు దిగగా, పోలీసులు అక్కడికి చేరుకుని స్థానికులను వ్యాన్‌లలో స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా పోలీసులకు, స్థానికులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఒక వైపు ప్లాంటు తరలించాలని ఆందోళనలు సాగుతుండగా, మరో వైపు ప్లాంటు పనులు చేపట్టేందుకు యుద్ధప్రాతిపధికన చర్యలు చేపట్టారు. ప్లాంటు పనులు నిలిపివేయాలని స్థానికులు ఆందోళన చేపట్టగా, పోలీసు బందోబస్తు మధ్య పనులు సాగిస్తున్నారు. ప్లాంటు పనులు జరిగే ప్రాంతంలో ప్రత్యేకంగా పోలీసులను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పనులు అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తామని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు.

# పోలీసు అమరవీరులను స్మరించుకుందాం : సిఐ నాగరాజు




రామంతాపూర్‌లో పోలీసు అమరువీరుల సంస్మరణ సదస్సులో ప్రసంగిస్తున్న సిఐ జి.నాగరాజు, భాభ్యనాయక్, మల్లేష్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 29 ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఉప్పల్ ట్రాఫిక్ సిఐ జి.నాగరాజు కోరారు. ఈ మేరకు బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల రామంతాపూర్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐ జి.నాగరాజు, భాభ్యనాయక్, జి.మల్లేష్ మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతలు కాపాడడంతో తమ వంతు పాత్ర పోషిస్తారని తెలిపారు. సంక్షోభం, విపత్తు, ఇతర పనుల్లో వారి త్యాగం మరువలేనిదన్నారు. అమరవీరుల ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు మంచి నడవడికతో విద్యబోధన చేసుకోవాలని, చట్టాలను ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, మాధవరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం హుండీల లెక్కింపు



కార్తీకపౌర్ణమి మహోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఇఓ లావణ్య, ధర్మకర్తల మండలి సభ్యులు

**సైదాబాద్, అక్టోబరు 29 ప్రభాతవార్త:** కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం హుండీలను బుధవారం లెక్కించారు. హుండీల ద్వారా 111 రోజులకు రూ.39,92,091లు, 63 యుఎస్.డాలర్లు, 30 యు.కె.పౌండ్లు, 35 యు.ఏ.ఇ దిర్హాన్స్, 10 సౌది రియాల్స్ దేవస్థానానికి సమకూరాయి. దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమీషనరు ఏ.చంద్రశేఖర్ పర్యవేక్షణలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎస్.లావణ్య సమక్షంలో హుండీలను లెక్కించారు. అంతకుముందు కార్తీకపౌర్ణమి మహోత్సవ ఆహ్వాన పత్రిక బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ధర్మకర్తలు పూల నాగరాజు, దిండు ప్రవీణ్‌గౌడ్, కొంద్ర సంతోష్ కుమార్, తోకటి కిరణ్ కుమార్, కుకునూరి గోపాల్‌రెడ్డి, కె.కవిత, ఎం.రాజేశ్వరి, సింగంశెట్టి శ్రీనివాస్, ఓరుగంటి నరేష్, ఎక్స్ అఫీషియో సభ్యులు ఎస్.అంబాప్రసాద్, దేవాలయ సిబ్బంది, అర్చకులు, వివిధ సంస్థల వాలంటీర్లు పాల్గొన్నారు.

# మూఢ నమ్మకాలపై ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల అవగాహన




మూఢ నమ్మకాలపై అవగాహన కల్పిస్తున్న బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నాదర్‌గుల్ అంబేద్కర్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక క్యాంపులో భాగంగా ఐదవ రోజు బుధవారం మూఢ నమ్మకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలు, ఇతర సమస్యలపై ప్రజలను చైతన్యపరచడానికి నాటికలు, పాటలు, నృత్యాల రూపంలో అవగాహన కల్పించారు. అదే విధంగా మాదక ద్రవ్యాల వల్ల అనర్థాలు, పర్యావరణకు హాని కలిగించే ప్లాస్టిక్, మద్యపానం తదితర వాటిపై నృత్యరూపకాలతో అవగాహన కల్పించారు. ఈ క్యాంపుకు హాజరైన విశ్రాంత ప్రిన్సిపాల్ విద్యార్థుల కెరీర్ గైడెన్స్‌పై స్ఫూర్తిదాయక ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ రామరాజు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎన్.జ్యోతి, డాక్టర్ ఎన్.వెంకట్‌రెడ్డి, వాలంటీర్లు, స్థానిక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్‌కు మద్దతుగా రహమత్ నగర్ డివిజన్‌లో ప్రచారం

## -పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



**బోడుప్పల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త ;** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకై మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ , బోడుప్పల్ మాజీ మేయర్ తోటకుర అజయ్ యాదవ్ , బి బ్లాక్ జనరల్ సెక్రెటరీ కొత్త కిషోర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ భూక్య సు మన్ , కాంగ్రెస్ నాయకులు, తదితరులు కలిసి రహమత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు.